క్లుప్తంగా

విజేతలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి



విద్యార్థిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

చొప్పదండి: సైనిక శిక్షణ పొంది ఎన్‌డీఏలో ఎయిర్ ఫోర్స్ వింగ్‌కు ఎంపికైన రామడుగు సిద్ధార్థ్‌ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక శిక్షణ కళాశాల డైరెక్టర్ కల్నల్ కేసీరావు, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి అన్నారు. గురుకుల సైనిక శిక్షణ కళాశాలలో విద్యనభ్యసించి, ఎన్‌డీఏకు ఎంపికైన సిద్ధార్థ్, తల్లిదండ్రులు మల్లయ్య, జమునను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. సైనిక శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రమోద్, శంకర్, సంపత్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

హుజూరాబాద్: మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు బుధవారం వినతిపత్రం సమర్పించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని లైటింగ్స్, టెంట్లు, చర్చీల చుట్టూ పరిసరాలను శుభ్రం చేయించాలని వినతిపత్రంలో కోరారు. పండుగ రోజు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు.

సన్మానం



సత్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి నాగరాజు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికయ్యారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే శాలువాతో నాగరాజును సత్కరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, యువజన కార్యదర్శిగా ఎన్నికవ్వడంతో బాధ్యత మరింత పెరిగిందని నాగరాజు అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు టేకుల శ్రావణ్, చెంచల మణిదీప్, అకునూరి అజిత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులే చొరవ తీసుకోవాలి

చిగురుమామిడి: గ్రామంలో కోతులు, పందుల బెడదకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, కమిటీ ద్వారానే గ్రామాభివృద్ధికి సలహాలు, సూచనలు తీసుకోవాల్సి ఉంటుందని ఎంపీడీవో, గ్రామ స్పెషలాఫీసర్ మధుసూదన్ అన్నారు. బుధవారం చిగురుమామిడిలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో మాట్లాడారు. కోతులను పట్టించేందుకు గ్రామస్తులే చొరవ తీసుకోవాలని, అధికారులు ఏమిచేయలేరని అన్నారు. అన్నివర్గాలవారు కమిటీగా ఏర్పడాలన్నారు. ఊరు బయట పందుల పెంపకం కోసం షెడ్డు నిర్మించాలన్నారు. సమావేశంలో కార్యదర్శి రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూమిపూజ



భూమిపూజ చేస్తున్న బత్తిని శ్రీనివాస్‌గౌడ్

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బస్వయ్య, కుమార్ యాదవ్, మధు, సంపత్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీరువా వితరణ

చొప్పదండి: పట్టణంలోని రాంనగర్ అంగన్‌వాడీ కేంద్రానికి చొప్పదండికి చెందిన తొడుపునూరి లక్ష్మయ్య బుధవారం బీరువా వితరణ చేశారు. కార్యక్రమంలో మల్లేశం, కొల్లూరి జితేందర్, ఆనందం, వల్లాల కృష్ణహరి, జగన్, రవి, లక్ష్మీకాంతం, మాదూరి శ్రీనివాస్, దూస రాము, నరేశ్, సాంబమూర్తి పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమానికి వృద్ధుడి తరలింపు

రామడుగు: కరీంనగర్ బస్టాండ్‌లో భిక్షాటన చేస్తున్న మహారాష్ట్రకు చెందిన వృద్ధుడిని మండలంలోని వెలిచాల స్పందన అనాథ ఆశ్రమానికి తరలించారు. బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారులు ఆశ్రమ నిర్వాహకుడు మంచికట్ల శ్రీనివాస్‌కు సమాచారం అందివ్వగా వృద్ధుడిని తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది రమణ, కవిత, మానస పాల్గొన్నారు.

వరికొయ్యలు కాల్చొద్దు

- పంటకు మేలు చేసే కీటకాలు నశించి భూసారం దెబ్బతింటుంది
- పర్యావరణ కాలుష్యంతోపాటు ప్రమాదం జరిగితే ఆస్తి, ప్రాణనష్టం
- వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నా మారని రైతుల తీరు



పొలంలోని వరికొయ్యలను కాల్చివేస్తున్న రైతులు

జమ్మికుంట: రైతులు వరికొయ్యలను కాల్చడం వల్ల పంటకు నష్టం చేకూరుతుంది. పంటలకు మేలు చేసే కీటకాలు నశించి, భూసారం దెబ్బతినడంతోపాటు పంట దిగుబడి తగ్గుతుంది. వరికొయ్యలు కాల్చడం వల్ల కొన్నిసార్లు ప్రమాదాలు జరిగి ఆస్తి, ప్రాణనష్టం సంభవిస్తాయి. మంటలు వ్యాపించి పశుగ్రాసం దగ్ధం కావడంతోపాటు పక్కనున్న రైతుల బోరుమోటార్లు, వైర్లు కాలిపోయి వివాదాలకు దారితీస్తాయి. వానాకాలం పంట పూర్తయిన తర్వాత రైతులు వరికొయ్యలు కాల్చేస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నా రైతులు తీరు మారడం లేదు. పంటకాలం పూర్తికాగానే రైతువేదికల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే పర్యావరణ పరిరక్షణ, భూసారం దెబ్బతినకుండా కాపాడినవారవుతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నష్టాలు..

- వరికొయ్యలు తగలబెట్టడం వల్ల నేలలోని పోషకాలు నష్టపోవమే కాకుండా మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తాయి.
- సూక్ష్మజీవులు నశించడం వల్ల పొలానికి వేసిన ఎరువులు పంటకు అందక దిగుబడి తగ్గే అవకాశం ఉంది.
- వరికొయ్యలు దగ్ధమైతే నేలలోని సేంద్రియ కర్బనం, కార్బన్‌డైఆక్సైడ్‌గా మారి వాతావరణ ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణమవుతాయి.
- పొగతో గాలి కాలుష్యం ఏర్పడుతుంది.

లాభాలు..

- పంట కోసిన వెంటనే వరికొయ్యలను కలియందున్నడం వల్ల తర్వాత పంటలకు సేంద్రియ ఎరువుగా తయారవుతుంది.
- నేలలోని తేమ ఆవిరి కావడం తగ్గడంతోపాటు పగుళ్లు ఏర్పడవు.
- నేలలోకి నీరు ఇంకిపోవడంతో నేల కోత అరికడుతుంది.
- వరికొయ్యలు కలియ దున్నడం ద్వారా పోషకాలు నేలకు చేరి పంట అవశేషాలు, వ్యర్థాలు కంపోస్ట్ ఎరువుగా మారుతుంది.
- కొయ్యలను కలియదున్నిన ఎకరా పొలంలో 50 కిలోల సూపర్‌ఫాస్ఫేట్ వేస్తే మిగిలిన వరికొయ్యలు తొందరగా కుళ్లిన తర్వాత వేసే పంటలకు పోషకాలు అందుతాయి.
- పొలంలో సేంద్రియ కర్బనశాతం పెరగడంతో పంట దిగుబడి 5 నుంచి 10 శాతం పెరుగుతుందని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.

వరికొయ్యలు కలియదున్నాలి



వరికొయ్యలు తగలబెట్టకుండా కలియదున్నాలి. కలియదున్నడం వల్ల కంపోస్ట్ ఎరువుగా తయారవుతుంది. దీంతో పంటకు అధిక పోషకాలు అందడంతోపాటు పంట దిగుబడి పెరుగుతుంది. సందేహాలు, ఇతర సూచనలకు రైతులు జమ్మికుంట కేవీకే శాస్త్రవేత్తలను సంప్రదించాలి.

– విజయ్, కేవీకే సేద్యపు విభాగం శాస్త్రవేత్త, జమ్మికుంట

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు





అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్, గుండ్లపల్లిలో మాట్లాడుతున్న ఎస్సై నరేశ్


చొప్పదండి: యువత మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం నాశనం అవుతుందని రూరల్ ఎక్సైజ్ ఎస్ఐ విజయభాస్కర్ అన్నారు. గుమ్లాపూర్ జెడ్పీహెచ్ఎసలో మత్తుపదార్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్‌పై దృష్టి సారించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కాన్షియస్నెస్ క్లబ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీచర్లు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గన్నేరువరం: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై తాండ్ర నరేశ్ అన్నారు. డ్రగ్స్ అనర్థాలు, నిర్మూలనపై మండలంలోని గుండ్లపల్లి ఎస్ఆర్‌కే పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను వివరించారు. గ్రామాల్లో మాదకద్రవ్యాల వినియోగంపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న రాంగోపాల్‌రెడ్డి



నియామకపత్రాలు అందజేస్తున్న శంకర్, జగన్

చిగురుమామిడి: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఇందుర్తిలో బూతు కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గడపగడపకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా నాయకులు మురళీమనోహర్, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మణ్, రఘు, కొంకట లక్ష్మణ్, ముత్తయ్య, పోచయ్య, సంపత్, మోహన్, శ్రీనివాస్, అజయ్, వంశీ, చారి, రాజిరెడ్డి, ప్రేమలత, లక్ష్మి పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామ 197, 198 బూత్‌ల బీజేపీ అధ్యక్షులుగా విలాసాగరం రాయమల్లు, కొంకటి రవిని బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, నాయకులు కంసాని సత్తయ్య, గువ్వ వెంకటేశం, బుర్ర రాములు, నాగవెల్లి లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి పర్శరాములు, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు గడ్డం సుమిత్ రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షుడు బామండ్ల రాజు, సోషల్ మీడియా కన్వీనర్ గూడెల్లి మల్లేశం, రాజేందర్, మహేష్, చంద్రశేఖర్, మల్లేశం, వికాస్, పవన్, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్: మండలంలోని పచ్చునూర్‌లో బుధవారం బీజేపీ నాయకులు బూత్ కమిటీలను నియమించారు. ఈకార్యక్రమంలో నాయకులు కత్తి ప్రభాకర్, రఘు, రాపాక ప్రవీణ్, రాజేందర్ రెడ్డి, రాజు, దేవేందర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి బాటనీ, జువాలజీ సబ్జెక్టులు బోధించుటకు అతిథి అధ్యాపక (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి.రమేశ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. సంబంధిత పీజీ సబ్జెక్టులో ఓసీ, బీసీలు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు బయోడేటా, విద్యార్హత పత్రాలతో 19వ తేదీన ఉదయం కళాశాలలో హాజరు కావాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.

22న క్రీడా పోటీలు

గన్నేరువరం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 22న నెహ్రూ యువకేంద్రం, యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ, పరుగు పందెం, షటిల్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు యువజన సంఘాల సభ్యుడు అనిల్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ఇవ్వనున్నామని, వివరాలకు 9704448581 నంబర్ సంప్రదించాలని కోరారు.

కరాటేలో గోల్డ్ మెడల్స్



గన్నేరువరం: హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో 15న జరిగిన ఐదో జాతీయ స్థాయి చాంపియన్ షిప్ కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో మండలంలోని గుండ్లపల్లి రామకృష్ణ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. కౌశిక్‌రెడ్డి, శ్రీజ, రమ్య, శ్రీహిత్, వరుణ్ గోల్డ్ మెడల్ సాధించగా బుధవారం హెచ్‌ఎం ప్రజ్ఞశృతి అభినందించారు. పాఠశాల నుంచి ఏటా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటున్నారని, పిల్లలకు చదువుతో పాటు క్రీడలు, ఆత్మరక్షణకు కుంగ్‌ఫూ, కరాటే, జూడో శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ ఇన్‌చార్జి గంగారెడ్డి, కరాటే మాస్టర్ శ్రీనివాస్, టీచర్లు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సదస్సు

మానకొండూర్: మండల కేంద్రంలోని అసిస్టెంట్ ఇంజినీర్ ఆఫీస్‌లో గురువారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాలచారి బుధవారం ప్రకటనలో తెలిపారు. రాతపూర్వక ఫిర్యాదులను ఉదయం పదిన్నర నుంచి ఒంటిగంట వరకు స్వీకరిస్తామని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యదర్శుల సంఘం

వీణవంక: వీణవంక మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా కె.నాగరాజు, ప్రధాన కార్యదర్శి గా రాజేందర్, గౌరవ అధ్యక్షుడిగా మధుసూదన్, ఉపాధ్యక్షురాలిగా యశోద, సంయుక్త కార్యదర్శులుగా రవి, ఐలోని, కోశాధికారిగా కృష్ణను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నియామకం

వీణవంక : పీఆర్‌టీయూటీజీ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వీణవంక మండలశాఖ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా చాడ మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సుకోసి అశోక్‌ను ఎన్నుకొని నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాజిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాంరెడ్డి, జయేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, టీచర్లు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులపై ప్రచారం తగదు

జమ్మికుంట: పట్టణంలోని పలు ప్రైవేటు స్కూల్ బస్సులపై ఓ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికల ప్రచార పోస్టర్లు వేయడం సరికాదని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులను నిర్ణయించలేదని, విద్యార్థులు ప్రయాణించే బస్సులకు స్టికర్లు వేయడం తగదని, ఎన్నికల ప్రచారంలో వినియోగిస్తున్న స్కూల్ బస్సులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్‌ఎస్‌దే..

కరీంనగర్‌కార్పొరేషన్: రైతులకు బేడీలు వేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్ విమర్శించారు. డీసీసీ కార్యాలయంలో బుధవారం మాట్లాడారు. దొంగే దొంగ దొంగ అన్నట్లుగా రైతులకు బేడీలు వేశారని అంబేడ్కర్ విగ్రహానికి వినతులిచ్చారని మండిపడ్డారు.

బల్దియాకు 48 మంది కొత్త ఉద్యోగులు

కరీంనగర్ కార్పొరేషన్: నగరపాలక సంస్థకు కొత్తగా 48 మంది ఉద్యోగులు వచ్చారు. ఇటీవల గ్రూప్–4 ద్వారా ఉద్యోగాలు పొందారు. ఉద్యోగులను పురపాలకశాఖ కరీంనగర్ నగరపాలక సంస్థకు కేటాయించింది. 42 మంది వార్డు అధికారులుగా, ఐదుగురు జూనియర్ అకౌంటెంట్లుగా, ఒకరు జూనియర్ అసిస్టెంట్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పలువురు బిల్ కలెక్టర్లు వార్డు అధికారులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వార్డు అధికారులుగా నియమించబడడంతో పని విభజన సులువు కానుంది.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



హుజూరాబాద్: పట్టణ శివారులోని మహాత్మాజ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు బుధవారం గంగిశెట్టి మధురమ్మ ట్రస్టు నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యంతో చదువుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి స్పందన





సైదాపూర్: వెన్కెపల్లి గ్రామ నడిబొడ్డున చెత్తను డంపింగ్ చేస్తుండటంతో పారిశుధ్యం లోపించి గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారని, ఈ నెల 14న 'సాక్షి'లో వాట్సాప్ కథనం ప్రచురితమైంది. గ్రామపంచాయతీ అధికారులు కథనానికి స్పందించి మంగళవారం చెత్త, ముళ్లపొదలను తొలగించారు. సమస్యకు పరిష్కారం చూపిన 'సాక్షి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

ఆధ్యాత్మికం



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



మహాపడిపూజలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

ఘనంగా మహా పడిపూజ

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక నివాసంలో బుధవారం రాత్రి మహా పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప భక్తులు భారీగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయంలో బుధవారం అయ్యప్ప పడిపూజ కత్తి రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, పూజారి చరణాచార్యులు, సాయిచరణ్, సత్యానందం, మునీందర్, సుధాకర్ గౌడ్, రాములు, భాస్కర్, ఇప్పనపల్లి సాంబయ్య, నలుమాచు రామకృష్ణ, దండె రవీందర్, పూసాల భూమేశ్ పాల్గొన్నారు.



శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయంలో..

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణానికి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఆలయం పునఃనిర్మాణానికి ప్రభుత్వం సీజీఎఫ్ కింద రూ.యాభై లక్షలు మంజూరు చేసింది. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఆలయం చైర్మన్ గాజుల శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు బస్వయ్య, రామస్వామి, రాజకొంరయ్య, అనిల్, సమ్మయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్ తనుకు ప్రభాకర్, తనుకు ఓంకారం, ఆలయ కమిటీ బాధ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై వినతి



రామడుగు: ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హుజూరాబాద్: కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ చైర్మన్, రిటైర్డ్ జడ్జీ షామీమ్ అక్తర్ హాజరు కాగా బుధవారం టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ వినతిపత్రం సమర్పించారు. మాలలు ఆర్థిక, రాజకీయ, ఉద్యోగపరంగా అభివృద్ధి చెందారని, ఎస్సీల నుంచి తొలగించి బీసీలో చేర్చాలని కోరారు. ఎస్సీల్లో 59 కులాలకు సంబంధించిన ప్రతి కులానికి న్యాయం జరగాలని ఎవరి వాటా వారికి దక్కాలని ఏబీసీడీ వర్గీకరణ చేయాలని కోరారు. వెంట నాయకులు రమేష్, వసంత్, ఆదిత్య, అనిల్, జీడీ సదానందం ఉన్నారు.

జమ్మికుంట: పట్టణానికి చెందిన మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య ఎస్సీ వర్గీకరణ చేయాలని షామీమ్ అక్తర్‌కు వినతిపత్రం అందజేశారు. వర్గీకరణ రాష్ట్ర యూనిట్‌గా అమలు చేయాలని, రాష్ట్రంలో 59 కులాలు ఉండగా జనాభా ప్రకారం రిజర్వేషన్లలో ఎవరి వాటా వారికి చెందే విధంగా ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు మట్టెల తిరుపతి, మారెపల్లి ప్రభాకర్, మోరే కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: ఎస్సీ వర్గీకరణ తక్షణం అమలు చేయాలని మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు కరీంనగర్‌లో షమీమ్ అక్తర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి శంకర్ తదితరులున్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

ఇల్లందకుంట: ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడటంతో గీతకార్మికుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బొమ్మ రవి (43) బుధవారం తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారడంతో కిందపడిపోయాడు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన చికిత్సకు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గీతవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాని మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేశ్, మాజీ వైస్ ఎంపీపీ ఆరెల్లి జోత్స్న శ్రీనివాస్, గౌడసంఘం నాయకుడు దోరి అశోక్ డిమాండ్ చేశారు.

బైక్ అదుపు తప్పి ఒకరికి తీవ్రగాయాలు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డు కమాన్ వద్ద బైక్ అదుపు తప్పి సమీపంలోని విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నది. స్థానికులు తెలిపిన వివరాలు.. వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి బైక్ వస్తుండగా బైక్‌పై వస్తుండగా ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలైన శ్రీనివాస్‌రెడ్డిని 108లో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు ఎంజీఎంకు తీసుకెళ్లారు.

ఒకరిపై కేసు

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామానికి చెందిన మధుపై బుధవారం కేసు నమోదు చేశామని ఎస్సై తాండ్ర నరేశ్ తెలిపారు. గ్రామ సమీపంలోని మిడ్ మానేరు ప్రధాన కాల్వ మట్టిని అక్రమంగా తరలించడమే కాకుండా పొలంలోకి తరలించి చదును చేయిస్తున్నాడని, అడ్డుకున్న గ్రామస్తులను బెదిరించాడని నీటి పారుదలశాఖ ఏఈఈ మహేందర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.